GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 08-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# భంజాగాడ 27/1లో మిస్టరీ మరింత ముదురుతోంది..!



- నకిలీ సేల్ డీడ్ లు... నకిలీ కోర్ట్ ఆర్డర్ లు అని చెప్పిన అధికారుల మౌనం ఎందుకు...?
- RTIలో ప్రభుత్వ భూమి.. పర్మిషన్లు లేవని సమాచారం.. మరి నిర్మాణానికి ఆధారం ఏమిటి..?
- రికార్డులు ఒకలా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా.. అధికారుల స్పందన ఎపుడు..?
- సర్వే నంబర్ 27/1పై సమగ్ర విచారణకు సిద్ధమా..? రెవెన్యూ, మున్సిపల్ అధికారుల ముందు కీలక ప్రశ్నలు..







అధికారుల స్పందన వచ్చేంత వరకు..
ఈ వ్యవహారంపై మా పరిశీలన కొనసాగుతుంది

2లో

## ప్రధానాంశాలు

- నకిలీ సేల్ డీడ్ లు... నకిలీ కోర్ట్ ఆర్డర్ లు అని చెప్పిన అధికారుల మౌనం ఎందుకు?
- RTIలో ప్రభుత్వ భూమి.. పర్మిషన్లు లేవని సమాచారం.. మరి నిర్మాణానికి ఆధారం ఏమిటి?
- రికార్డులు ఒకలా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా.. అధికారుల స్పందన ఎప్పుడు?
- సర్వే నంబర్ 27/1పై సమగ్ర విచారణకు సిద్ధమా..? రెవెన్యూ, మున్సిపల్ అధికారుల ముందు కీలక ప్రశ్నలు..

## ఆర్టీసీ మిదాని డిపోలో ఎన్నికల ప్రచారం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మరియు తెలంగాణ వర్కర్స్ యూనియన్ నాయకుడు అశ్వద్ధామ రెడ్డి మిదాని డిపోలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డిపోలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి మాట్లాడి, కార్మికుల హక్కుల సాధన కోసం తెలంగాణ వర్కర్స్ యూనియన్ కి మద్దతు తెలపాలని కోరారు. కార్మికులంతా ఐక్యంగా టిడబ్ల్యూయు అధికారిక  గుర్తు అయిన బాణం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిదాని డిపో అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, చంపాపేట డివిజన్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్ తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను వేగవంతం చేయాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్‌పేట్ సర్కిల్ 60వ డివిజన్ మీర్‌పేట్ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బడంగ్‌పేట్ సర్కిల్ 60వ డివిజన్ మీర్‌పేట్ పరిధిలో బతుకమ్మ ఘాట్ల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మహేశ్వరం శాసనసభ్యురాలు, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్  సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ?బుధవారం నాడు చందన చెరువు, మంత్రాల చెరువుల వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులు మరియు బతుకమ్మ పండుగ ముందస్తు ఏర్పాట్లపై బడంగ్‌పేట్ సర్కిల్ డిసి సమ్మయ్య, డిఈ హరిణి, రూపలతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటారని అన్నారు. చెరువుల వద్ద సుందరీకరణ పనులు, లైటింగ్, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్యం మరియు భద్రతా చర్యలను వేగవంతం చేయాలని  స్పష్టమైన సూచనలు చేశారు.



# నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**ఇంటి నిర్మాణం ఫినిషింగ్ పనులకు సిమెంట్ అందజేత**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** నిరుపేద కుటుంబ సొంతింటి కలను సాకారం చేసేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. వెల్దండ మండలానికి చెందిన బొక్కల నరసింహ ఇంటి నిర్మాణం ఫినిషింగ్ పనులకు అవసరమైన సిమెంట్‌ను తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి నిర్మాణంలో తనవంతు సహకారం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య, మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి నిరంజన్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగయ్య, బాదేపల్లి గోపాల్ కుమార్, ముదిరాజ్ జంగిలి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలిపోయిన మోటార్ల స్థానంలో కొత్త మోటార్లు

**గ్రామపంచాయతీ నిధులతో రెండు కొత్త మోటార్ల ఏర్పాటు**

**కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో కాలిపోయిన రెండు విద్యుత్ మోటార్ల స్థానంలో గ్రామపంచాయతీ నిధులతో కొత్త మోటార్లను ఏర్పాటు చేశారు. మోటార్లు కాలిపోయిన విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సర్పంచ్ రాయికంటి బిక్షపతి వెంటనే స్పందించి, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు కొత్త మోటార్లను కొనుగోలు చేశారు. మూడో వార్డులోని మంగలి శివకుమార్ ఇంటి సమీపంలో ఉన్న, రెండో వార్డుకు నీటిని సరఫరా చేసే మోటార్‌తో పాటు దేవర చెరువులోని శివాలయం గల్లి, బీసీ వాడకు నీటిని సరఫరా చేసే మరో మోటార్‌ను గురువారం ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలకు నీటి సరఫరా సమస్య తొలగనుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాయకంటి బిక్షపతి మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంపుగూడెం వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా







- డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం
- వాహనదారుల అప్రమత్తతే రోడ్డు ప్రమాదాల నివారణకు సరైన ఆయుధం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల: అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, సర్వేజన ఫౌండేషన్ సహకారంతో చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద ఎన్‌హెచ్--65 జాతీయ రహదారిపై ప్రయాణించే భారీ వాహనాలు, ట్రక్కుల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు లోపాలు ఉన్న వారికి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతలో డ్రైవర్ల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు అత్యంత కీలకమని అన్నారు. భారీ వాహనాల డ్రైవర్లు ఎక్కువ దూరం, ఎక్కువ సమయం ప్రయాణించాల్సి ఉండటంతో కంటి అలసట, చూపు మందగించడం, నిద్రలేమి, శారీరక అలసట వంటి కారణాలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. అందువల్ల డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, కంటి చూపును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో డిఫెన్సివ్ డ్రైవింగ్ ఎంతో ముఖ్యమని ఎస్పీ తెలిపారు. రోడ్డుపై ఇతర వాహనదారులు తప్పులు చేసే అవకాశం ఉందనే విషయాన్ని ముందుగానే ఊహించి, ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన విధంగా వాహనం వేగాన్ని తగ్గించడం, సురక్షిత దూరం పాటించడం, అవసరమైన సమయంలో బ్రేకులు వేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రైవర్ తన వాహనాన్ని మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న వాహనాలు, పాదచారులు, రోడ్డు పరిస్థితులు, మలుపులు, రహదారి పక్కన ఉన్న ప్రమాదకర ప్రాంతాలను నిరంతరం గమనిస్తూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని అన్నారు. డ్రైవర్లు అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి ప్రమాదకర చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో హైవేలపై భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువగా అలసట అనిపించినప్పుడు వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో నిలిపి విశ్రాంతి తీసుకున్న తర్వాతే ప్రయాణాన్ని కొనసాగించాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది ప్రాణాలు కోల్పోయారని, వారిలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు హెల్మెట్ ధరించకపోవడం కారణంగా 32 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని ఎస్పీ సూచించారు. హెల్మెట్ కేవలం ట్రాఫిక్ నిబంధన కోసం కాకుండా ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారుల బాధ్యతతో పాటు రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి అప్రమత్తత అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. "రోడ్డుపై మనం చేసే చిన్న తప్పిదం మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవచ్చు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వాహనాలు నడపాలి" అని సూచించారు. ఎన్‌హెచ్--65 వంటి జాతీయ రహదారులపై నిరంతరం ప్రయాణించే భారీ వాహనాల డ్రైవర్ల కోసం నిర్వహిస్తున్న ఇలాంటి కంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎస్పీ తెలిపారు. డ్రైవర్ల కంటి చూపు, ఆరోగ్యం సరిగా ఉండటం రోడ్డు భద్రతకు ఎంతో అవసరమని, ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. శివరాం రెడ్డి, ఎస్‌బీ సీఐ నాగరాజు, ఎస్ఐలు వెంకట్ రెడ్డి, విష్ణు, డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య, స్థానిక సర్పంచ్ బొంత చంద్రా రెడ్డి, సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రదీప్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, లారీ అసోసియేషన్ సభ్యులు, భారీ వాహనాల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో కల్వకుర్తి మున్సిపాలిటీ

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ.. దసరాలోపు అన్ని వార్డుల్లో కార్యాలయాలు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ భృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 7, 20, 21, 9, 10వ వార్డుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాలను చైర్‌పర్సన్ భృంగి రత్నమాల ఆనంద్ కుమార్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మిగిలిన వార్డుల్లో దసరా పండుగలోపు వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని చైర్‌పర్సన్ వెల్లడించారు. వార్డు స్థాయిలోనే ప్రజలకు అవసరమైన సేవలు, సమస్యల పరిష్కారానికి చర్యలు అందేలా కార్యాలయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమీన్‌పూర్ లో రూ.74.50 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాల

- అమీన్‌పూర్ ప్రభుత్వ విద్యారంగంలో సరికొత్త అధ్యాయం
- రూ.74.50 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన
- పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యం
- విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



**అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 07:** పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన ఉచిత విద్యను అందించడమే లక్ష్యంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రూ.25 కోట్లతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి, సుల్తాన్‌పూర్‌లో ఎకరం 10 గుంటల విస్తీర్ణంలో రూ.49.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాల భవనానికి బుధవారం వారు శంకుస్థాపన చేశారు. రూ.364 కోట్లతో విద్యా మౌలిక వసతులు పటాన్‌చెరు నియోజకవర్గంలోని 9 డివిజన్ల పరిధిలో మొత్తం రూ.364 కోట్లతో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కొత్త పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, ఆట స్థలాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఆధునిక వసతులు కల్పించనున్నట్లు వివరించారు.

### నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరంలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్ది పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే లక్ష్యమని నందారం నరసింహ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, డీసీ ప్రదీప్ కుమార్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ సుధాకర్, డీఈలు రాజు, వెంకటరమణ, ఏఈలు వరుణ్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో భారీగా గంజాయి పట్టివేత

- 35 కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్
- రూ.17.60 లక్షల విలువైన గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు):** గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆమనగల్లు మార్కెట్ యార్డు వద్ద 35 కిలోల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 17 ప్యాకెట్లలో ఉన్న గంజాయితో పాటు వివో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, ఇతర వస్తువుల విలువ సుమారు రూ.17.60 లక్షలు ఉంటుందని మహేశ్వరం జోన్ డీసీపీ నారాయణరెడ్డి తెలిపారు. ఆమనగల్లు పోలీసులు, ఎస్‌ఓటీ బృందం సంయుక్తంగా అక్టోబర్ 6న మార్కెట్ యార్డు వద్ద తనిఖీలు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. విచారణలో వారు ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధికి చెందిన కుంజం చందు బాబు దొర (26), కొసు వెంకట సాయి బాబు దొర (23)గా గుర్తించారు. పోలీసుల విచారణలో రంపచోడవరం ప్రాంతానికి చెందిన 'అభి' అనే వ్యక్తి గంజాయి సరఫరా కోసం నిందితులతో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడైంది. ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెల్లిస్తానని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. రాజమండ్రి నుంచి హైదరాబాద్ మీదుగా ఆమనగల్లుకు చేరుకున్న నిందితులు.. మార్కెట్ యార్డు వద్ద గుర్తుతెలియని వ్యక్తికి గంజాయి అప్పగించేందుకు వేచి ఉండగా పోలీసులకు చిక్కినట్లు వెల్లడించారు. వారి వద్ద ఉన్న 17 ప్యాకెట్లలో సుమారు 35 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అక్రమంగా రవాణా



చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని డీసీపీ నారాయణరెడ్డి హెచ్చరించారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న 'అభి' కోసం ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని డీసీపీ పేర్కొన్నారు. ఆమనగల్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్‌ఓటీ అధికారులు, పోలీసు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.



## పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

ప్రసవాల సంఖ్య పెంచాలి

జిల్లా వైద్యాధికారి డా.భాస్కర్

**వనపర్తి అక్టోబర్ 07 క్రైమ్ మిర్రర్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని వనపర్తి జిల్లా వైద్యాధికారి డా.భాస్కర్ చెప్పారు.బుధవారం ఆయన పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు.వైద్యశాలలో ఉన్న గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా, రాకుండా ప్రతి మంగళ వారం, శుక్రవారాల్లో అందరూ డ్రై డే కార్యక్రమం నిర్వహించాలనీ వైద్య సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.నదియా సదత్, పల్లె దవాఖాన డాక్టర్ వినీల,హెచ్ఐవో నర్సింగ్ రావు,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,ఫార్మసిస్ట్ కుమారి,స్టాఫ్ నర్సు లక్ష్మి,డీఈవో రాజేష్ గౌడ్,ల్యాబ్ టెక్నిషియన్ విక్టర్ రాజు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాచూర్ విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

11 కేవీ లైన్ షిఫ్టింగ్, 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మార్పు.. 40 నూతన స్తంభాల మంజూరుకు విజ్ఞప్తి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాచూర్ గ్రామంలో కొన్నేళ్లుగా నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యువ నాయకులు పడకంటి వెంకటేష్, గుత్తి చంద్రశేఖర్ బుధవారం హైదరాబాద్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ఇళ్లపై నుంచి, ప్రాథమిక పాఠశాల సమీపంలో వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను సురక్షిత ప్రాంతానికి షిఫ్టింగ్ చేయాలని కోరారు. అలాగే పాఠశాల పక్కన ఉన్న 25 కేవీ విద్యుత్ పరికరాన్ని మార్చడంతో పాటు, గ్రామంలో పాత స్తంభాల స్థానంలో 40 నూతన విద్యుత్ స్తంభాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, రాచూర్ గ్రామంలోని విద్యుత్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.





## మృతురాలి కుటుంబానికి పాపిశెట్టి రామన్న ఆర్థిక చేయూత

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):**అనారోగ్యంతో మృతి చెందిన మంగలికుంట తండాకు చెందిన కేతావత్ లక్ష్మీ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము ఆర్థిక సహాయం అందించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మంగలికుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో లక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాము.. బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, కుటుంబానికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న రామన్నకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, పత్య నాయక్, సిద్ధు, కళ్యాణ్, భీమ్లా, రాంజ్య, గణేష్, శ్రీను, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన పాపిశెట్టి రామన్న సేవలను గ్రామస్తులు అభినందించారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో కలిసి ఈవీఎం గోదాంను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం సీల్‌ను పరిశీలించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. గోదాం వద్ద భద్రతా సిబ్బంది నిరంతరం పటిష్ట నిఘా కొనసాగించాలని సూచించారు. గోదాం నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్‌తో పాటు గుర్తింపు పొందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్, బీఎస్పీ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి హబీబ్, విష్ణు, రామకృష్ణ, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కాలనీలో నూతన బోర్ ఏర్పాటు..!!

- బీసీ కాలనీ ప్రజల నీటి అవసరాలను గుర్తించిన రవి సాగర్
- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: మడక ప్రతాప్
- కాలనీ నీటి సమస్య పరిష్కారానికి కృషి: ఓడేటి లక్ష్మారెడ్డి
- ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం: ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న
- ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతుల కల్పన: సర్పంచ్ శంకరమ్మ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మండలంలోని సూరారం గ్రామంలోని బీసీ కాలనీలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన బోర్‌ను ఏర్పాటు చేశారు. కాలనీలో నీటి అవసరాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి బోర్ ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు ఓడేటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా బీసీ కాలనీలో నూతన బోర్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కాలనీలో తాగునీటి అవసరాన్ని గుర్తించి బోర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. 5వ వార్డు సభ్యుడు రవి సాగర్ మాట్లాడుతూ.. బీసీ కాలనీలో నీటి అవసరాన్ని గుర్తించి నూతన బోర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న మాట్లాడుతూ.. బీసీ కాలనీలో తాగునీటి సమస్యను గుర్తించి నూతన బోర్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలకు సహకరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వార్డు సభ్యుడు చల్ల మహేష్ మాట్లాడుతూ.. బీసీ కాలనీలో తాగునీటి అవసరం ఉన్న నేపథ్యంలో నూతన బోర్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కాలనీలో నీటి సమస్యను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలను స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం అందరం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన పరిష్కార చర్యలు చేపడతామని పేర్కొన్నారు. బీసీ కాలనీలో నూతన బోర్ ఏర్పాటు కావడంతో నీటి సమస్య కొంతమేర పరిష్కారం కానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బోర్ ఏర్పాటు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ పాల్గొని నూతన బోర్ ఏర్పాటును పరిశీలించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని తెలిపారు.

# ఓట్ చోరికి పాల్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను తొలగించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తాం.

- వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నేతల హెచ్చరిక.
- రేపు ఖమ్మంలో జరగబోయే విద్యార్థి,యువజన ప్రజాప్రదర్శనను జయప్రదం చేయండి.
- విద్యార్థులపై,యువతపై పోలీసుల లాఠీ చార్జీలను ఖండిస్తూ..వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన.




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాల్లో 13 కోట్ల పైగా ఓట్లను తొలగించి, ఓటు చోరీకి పాల్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించకపోతే దేశవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని, విద్యార్థులపై యువతపై బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న లాఠీ చార్జీలను వెంటనే ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల.రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.మనోజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి మస్తాన్, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మోడీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులపై యువతపై పోలీసులు చేస్తున్న లాఠీ చార్జీలను ఖండిస్తూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎస్.ఆర్.బి.జి. యన్.ఆర్ ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలు గా ఉండాల్సిన సుప్రీంకోర్టు,ఎన్నికల కమిషన్ లను కూడా బిజెపి, మోడీ ప్రభుత్వం జేబు సంస్థలుగా వాడుకుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలపైనే 13 కోట్ల ఓట్లను తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని వారన్నారు. వెంటనే ఓటు చోరీకి పాల్పడిన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞేనేష్ కుమార్ ను తొలగించి అరెస్ట్ చేయాలని,సర్ ప్రక్రియను ఆపాలని లేకపోతే దేశ వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి.రాజు, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు.శ్రావణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు త్రినాథ్, సుశాంత్, శ్రీరామ్, మనోహర్, జానీ పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మేకల.పవన్, పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు రాము, విశ్వంత్,సంజయ్, చందు, పి.డి.ఎస్.యు జిల్లా తిమ్మిడి.రఘు,బాలు,చరణ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వేంబావి గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన

**- ఎంపీడీవో జెల్లా పాండు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వేంబావి గ్రామంలో బుధవారం వీఎన్ రామ్‌జీ పథకంలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను చిట్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి జెల్లా పాండు, సాంకేతిక సహాయకురాలు ఝాన్సీతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతల పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ వాటి ప్రాముఖ్యతను గుర్తించాలని ఎంపీడీవో తెలిపారు.అనంతరం గ్రామంలోని మొక్కల నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు-వెంకన్న, ఉప సర్పంచ్ నక్క శివ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రహీమ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగ కేంద్రానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మాస శ్రీనివాస్ ఋషి సంస్కృతి యోగ సేవా కేంద్రం నిత్య సాధన యోగ ధ్యాన మందిరానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ యోగ సాధకులు చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్, మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేశారు. యోగ కేంద్రం వరకు సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. సాధకులకు హాల్ సరిపోకపోవడంతో భవనం విస్తరణకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సాధకుల సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా సీసీ రోడ్డు, ప్రహరీ గోడ, విద్యుత్ సదుపాయాలు, భవనం విస్తరణకు కృషి చేస్తానని చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు కృష్ణయ్య, నారబోయిన శ్రీనివాస్, కంచర్ల ఈశ్వరయ్య, నీల సత్యనారాయణ, పొన్నం లక్ష్మయ్య, గాదె ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా వీఓఏపై దాడి..

**కుల దూషణ ఆరోపణలతో అమర్‌నాథ్ అరెస్ట్**



**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** పికే. మల్లేపల్లి గ్రామంలో మహిళా వీఓఏపై కులం పేరుతో దూషణకు పాల్పడటంతో పాటు, భౌతికంగా దాడిచేసిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి అదే గ్రామానికి చెందిన, కొప్పుల అమర్‌నాథ్ గౌడ్ ను దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో, పోలీసులు బుధవారం ఉదయం అరెస్ట్ చేశారు. మహిళపై దాడి, కులం పేరుతో అవమానించడం వంటి ఆరోపణలు ఉండటంతో, పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ దర్యాప్తు చేపట్టారు. అక్టోబర్ 2న మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో, పికే. మల్లేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో, గ్రామసభ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా వీఓఏగా పనిచేసిన గనిపల్లి మాధవి, నాలుగు నెలల క్రితం ఉద్యోగం నుంచి తొలగించబడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఉద్యోగ తొలగింపుతో పాటు స్వయం సహాయక సంఘాలు, మహిళల పొదుపు సొమ్ము తదితర అంశాలపై, ఆమె గ్రామంలోని మహిళలతో మాట్లాడుతున్న సమయంలో వివాదం తలెత్తినట్లు సమాచారం. గ్రామసభ జరుగుతున్న ప్రదేశానికి అదే గ్రామానికి చెందిన, కొప్పుల అమర్‌నాథ్ గౌడ్ అక్కడికి రావడంతో మాధవితో అతనికి వాగ్వాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఆమెను కులం పేరుతో బహిరంగంగా దూషించడంతో పాటు, అత్యంత అభ్యంతరకరమైన పదజాలాన్ని ఉపయోగించి, అవమానించాడని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా ఆమెపై చేతులతో దాడి చేసి, కిందపడేసి కాళ్లతో తన్నినట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్రామసభ జరుగుతున్న సమయంలోనే, ఈ ఘటన చోటుచేసుకోవడంతో అక్కడున్న వారిలో ఆందోళన నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. బాధితురాలు గతంలో వీఓఏగా పనిచేసిన మహిళ కావడం. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు, మహిళల పొదుపు కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వీఓఏలు కీలకంగా వ్యవహరిస్తుంటారు. అలాంటి బాధ్యతలు నిర్వహించిన మహిళపై, బహిరంగ ప్రదేశంలో దాడి జరగడం, కులం పేరుతో దూషణకు పాల్పడినట్లు ఆరోపణలు రావడం గ్రామీణ సమాజంలో మహిళల భద్రత, సామాజిక గౌరవం, కుల వివక్ష వంటి అంశాలపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ముఖ్యంగా గ్రామసభ అనేది ప్రజలు తమ సమస్యలను, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసుకునే ప్రజాస్వామ్య వేదిక. అలాంటి ప్రదేశంలో ఒక మహిళ తనకు సంబంధించిన ఉద్యోగం, స్వయం సహాయక సంఘాలు, పొదుపు సొమ్ము వంటి అంశాలపై మాట్లాడుతున్న సమయంలో, ఆమెపై దాడి జరగడం ఆందోళన కలిగించే అంశంగా స్థానికంగా చర్చ జరుగుతోంది. గ్రామసభల్లో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉన్నప్పటికీ, విభేదాలు వ్యక్తిగత దూషణలు, దాడులు, కుల వివక్షకు దారితీయకూడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బాధితురాలు ఇచ్చిన రాత పూర్వక ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో, భారతీయ న్యాయ సంహిత, 2023తో పాటు ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీల నిరోధక) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించారు. నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్న పోలీసులు, తదుపరి చట్టపరమైన ప్రక్రియను చేపట్టారు. నిందితుడికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, అవసరమైన చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించే చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా ఘటనకు సంబంధించిన పరిస్థితులు, ఫిర్యాదులోని ఆరోపణలు, అందుబాటులో ఉన్న ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు తదితర అంశాలను పోలీసులు పరిశీలించనున్నారు. మహిళలపై దాడులు, అణగారిన వర్గాలపై వేధింపులు, కులం పేరుతో అవమానించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు

**ప్రజలకు మరింత చేరువ కానున్న పోలీసు సేవలు.. కాంగ్రెస్ శ్రేణుల హర్షం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మండల కేంద్రానికి ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడం సంతోషకరమన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆమనగల్లు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, పరిపాలనా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో ఆమనగల్లు ప్రాంత ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువకానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మార్కెట్ డైరెక్టర్ వాస్పుల శ్రీశైలం, ఆదివాసీ కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, ఎంపీపీ విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫరీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్‌రెడ్డి, వగ్గు మహేష్, మల్లేష్ నాయక్, ఉప్ప సర్పంచ్ విజయ్ నాయక్, అమర్‌సింగ్, గాజుల శ్రీను, బాబా, అలీం, సురేష్, నాసర్, రాఘవేందర్, రహీం, కృష్ణ యాదవ్, కందె సాయి, రాజు, మహేష్, కరీం, గౌస్, రఫీ, శివ, హరిలాల్, పరమేష్, నర్సింహ, గోపాల్, మైసయ్య, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్

**నూతన బాధ్యతలపై బీజేపీ నేతల అభినందనలు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వెల్దండ మండలం గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ను బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్ గౌడ్ అభినందించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ను పలువురు బీజేపీ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆచార్య పోతుగంటి భరత్, మంట వెంకటేష్, మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు, రామకృష్ణ, పడకల్ ఉపసర్పంచ్ దేవేందర్, మండల యాదగిరి, శ్రీను, దండు శీను తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో శారీరక ఎదుగుదల : డిపిఓ తరుణ్ చక్రవర్తి

**పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న డీపీఓ**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలం కొరటికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషకాహారంతో ఆరోగ్యం శారీరక ఎదుగుదల మెరుగు పడుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలు బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య, ఉప సర్పంచ్ మందుల అంజయ్య, మండల సూపరింటెంట్ విజయభాస్కర్,పంచాయతీ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, ఏఎన్ఎం సిహెచ్ పద్మ, అంగన్వాడి కార్యకర్తలు అండాలు ,సుజాత ,యాదమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** అర్హత కలిగిన కుటుంబాలు రేషన్ సరుకులు సులభంగా పొందేందుకు వీలుగా, రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను కొంపల్లి గ్రామ సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ ,ఉప సర్పంచ్ వెదిరె విజేందర్ రెడ్డి ,పాలకవర్గ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.అర్హత గల లబ్ధిదారులకు కార్డులను అందచేయడం జరిగిందన్నారు.. వార్డు సభ్యులు ,లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రూ.5,400 కోట్ల విద్యుత్ భారం మోపే కుట్ర.. రైతులపై కోతల దెబ్బ!

- ఈఆర్సీ ద్వారా అదనపు విద్యుత్ భారం వసూలు చేస్తున్నారని ఆరోపణ..
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, అక్టోబర్ 07(క్రైమ్ మిర్రర్):** కోదాడ ఈఆర్సీ ద్వారా ట్రూ-అప్ చార్జీల పేరుతో సుమారు రూ.5,400 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. బుధవారం కోదాడలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు.ప్రస్తుత కరువు పరిస్థితుల్లో సాగునీరు, విద్యుత్, యూరియా, రైతుబంధు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం విద్యుత్ కోతల కారణంగా రైతులు పంటలను కాపాడుకునేందుకు డీజిల్పై అదనపు ఖర్చు చేయాల్సి వస్తోందని విమర్శించారు.గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, 201 యూనిట్లు దాటితే మొత్తం బిల్లును వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే గతంలో బషీర్బాగ్లో జరిగిన విద్యుత్ ఉద్యమాలను ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిందని, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని మల్లయ్య యాదవ్ విమర్శించారు. కాంట్రాక్టర్ల బిల్లుల విషయంలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదని, సరైన పరిమాణంలో బూట్లు, యూనిఫాంలు కూడా ఇవ్వడం లేదని అన్నారు.కోదాడ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.ప్రభుత్వం ఆర్భాటాలు, ప్రచారాలు, అవినీతి ఆరోపణలతో పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన సమాధానం చెప్పాలని ఆయన కోరారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన

**- సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకపర్తి గ్రామానికి చెందినరూపాని యాదగిరికుమారుడు రూపాని హరీష్ అకాల మరణం చెందడం తీవ్ర విచారకరమని, వారి కుటుంబానికి గ్రామం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చిన్నకపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం, వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు తన వంతుగా ?5,000/- (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని హరీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, గ్రామంలోని ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేశపాక మధు, నాయకులు మేట్టు వెంకటేశం, వలిగొండ సత్యనారాయణ, పల్లపు ప్రశాంత్, పొలిమేర దశరథ, పొలిమేర పరమేష్, అన్నెపు కార్తీక్, ఎడ్ల మల్లయ్య, రూపాని నర్సింహ, రూపాని దుర్గయ్యలతో పాటు కాలనీ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి ఆర్థిక సాయం అందజేత



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు ఇప్పర్తి గ్రామానికి చెందిన ఇరిగి ఆంజనేయులు తండ్రి లింగయ్య కు ఇటీవల కాలంలో గొంతు ఇన్ఫెక్షన్ రావడంతో తన ఆరోగ్య నిమిత్తం జిల్లా పరిషత్ పాఠశాల పలివెలలలో 2003-2004 బ్యాచ్ స్నేహితులు 24 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.బోయ లింగస్వామి,పంతంగి లింగస్వామి,ఈరటి శంకర్,కోర్వోలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్, ప్రియాంక అరెస్టులను ఖండించిన

**- దైద రవీందర్**



**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్: ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీల అరెస్టును తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తీవ్రంగా ఖండించారు. విపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకలు,ఈసినెట్ అంశాలపై ప్రశ్నించేందుకు శాంతియుతంగా ర్యాలీగా వెళ్తున్న నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఎన్ని అణచివేత చర్యలు చేపట్టినా ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని దైద రవీందర్ తెలిపారు.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో కిష్టాపురం గ్రామములో మండల పంచాయతీ అధికారి కేదార్నాద్,సర్పంచ్ మాలుగు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీనపల్లి సైదులు,గ్రామస్థులతో,ప్రజాప్రతినిధులతో కలిసి పలు వార్డులో పర్యటించి సమస్యలను గుర్తించి,పరిష్కరిస్తామన్నారు.
**మునుగోడు క్రైమ్ మిర్రర్**



# కష్టాలను మెట్లుగా చేసుకుని.. పీహెచ్‌డీ సాధించిన కల్వకుర్తి యువకుడు

### హోటల్‌లో పనిచేస్తూ చదువు.. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** చదువుకోవాలన్న సంకల్పం ఉంటే పేదరికం అడ్డంకి కాదని నిరూపించారు కల్వకుర్తి పట్టణానికి చెందిన ఎదురుదోనా వినయ్ కుమార్. ఆర్థిక ఇబ్బందులతో చిన్నతనంలోనే హోటల్‌లో పనిచేస్తూ చదువును కొనసాగించిన ఆయన.. ఎన్నో కష్టాలను అధిగమించి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా సాధించారు. తాజాగా తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకుని తన విజయ ప్రస్థానాన్ని చాటుకున్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన వినయ్ కుమార్ అణగారిన కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ చదువుపై ఆసక్తిని మాత్రం వదులుకోలేదు. కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో హైదరాబాద్‌లోని హోటల్‌లో పనిచేస్తూ పదో తరగతి విద్యను పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ అనంతరం సంప్రదాయ విద్యను కొనసాగించే అవకాశం లేకపోయినా చదువుపై ఉన్న పట్టుదలతో డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా దూరవిద్యలో ఉన్నత విద్యను కొనసాగించారు. డిగ్రీతో పాటు తదుపరి విద్యను కూడా పూర్తి చేస్తూ ఉన్నత విద్య వైపు అడుగులు వేశారు. చదువుతో పాటు ఆర్థిక అవసరాల కోసం చిన్నచిన్న పార్ట్‌టైమ్ పనులు చేసుకుంటూ, ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును మధ్యలో ఆపకుండా లక్ష్యం వైపు అడుగులు వేసిన వినయ్ కుమార్.. ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ క్రమంలో బుధవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన 27వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాను స్వీకరించారు. పేదరికాన్ని జయించి ఉన్నత విద్యలో అత్యున్నత స్థాయికి చేరుకున్న వినయ్ కుమార్ విద్యా ప్రస్థానం పలువురికి స్ఫూర్తిగా నిలిచింది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు కష్టాలను అధిగమించి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఆయన జీవన ప్రయాణం ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభినందించారు. పీహెచ్‌డీ పట్టా అందుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. వినయ్ కుమార్‌ను అభినందిస్తూ.. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కు ధన్యవాదములు తెలిపిన సంకు శంకర్



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలములోని కొంపల్లి గ్రామానికి చెందిన సంకు శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాశ్ నేత, డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు మార్కేట్ కమిటీ చైర్మన్ నారాయణ,మండల అధ్యక్షులు సైదులు,వెదిరే మేఘారెడ్డి,సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి లతోపాటు పలువురికి ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## శ్రీవారి సన్నిధిలో తలసాని.. గోలి శ్రీనివాస్ రెడ్డి

### అనంతరం తిరుమలకు చేరుకున్న ప్రముఖులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనం అనంతరం మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తదితరులు తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తిశ్రద్ధలతో గడిపారు. వారితో పాటు పలువురు నాయకులు, అనుచరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన తుమ్మల పాండురంగారెడ్డి



**అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 06:**దసరా, బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గ్రామ పెద్దలతో కలిసి అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిసరాలను పరిశీలించారు. పండుగ రోజుల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో భద్రత, లైటింగ్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై స్థానిక నాయకులు, పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అమీన్‌పూర్ పెద్ద చెరువు ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలతో పాటు దసరా రోజున రావణ దహనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా ప్రజలంతా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. మహిళలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, నల్ల మధుసూదన్ రెడ్డి, కొండకల శీను, యాదగిరి, అమీన్‌పూర్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం

### తలకొండపల్లిలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల్లో విద్యాభ్యాసంపై అవగాహన కల్పించేలా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, పోషకాహారం, ఆరోగ్యం, పిల్లల ఎదుగుదలపై తల్లులకు అవగాహన కల్పించారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలంటే పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు వారి విద్యకు చిన్ననాటి నుంచే ప్రాధాన్యత ఇవ్వాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు, సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉపసర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య సెట్, వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్, కిషోర్, విఠల్, అంగన్వాడీ సూపర్‌వైజర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ మహిళలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు మండల పరిధిలోని కాశివారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ టి విద్యుత్ వైరు కరాబు అయ్యి ఇబ్బందులు పడుతుండటంతో సర్పంచ్ బొల్లం రమేష్, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకొని కొత్త వైరు మార్చారు. – **మునుగోడు క్రైమ్ మిర్రర్**

## వెలిమినేడు కాంగ్రెస్ నూతన పాలకవర్గం ఏర్పాటు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు, పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, చిట్యాల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా అంశాల సత్యనారాయణ, గౌరవాధ్యక్షులుగా బొంతల అంజిరెడ్డి, చీమల వీరేశం, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పగిళ్ల యాదయ్య, ఉపాధ్యక్షులుగా తాటికొండ సత్యనారాయణ, జనగాం సత్యనారాయణ, కోశాధికారిగా దేశబోయిన మల్లేష్‌తో పాటు పలువురిని నియమించారు. నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఉప సర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య, పిట్టంపల్లి, బొంగునిచెరువు సర్పంచులు అందె రాములు, కట్ట ఆశయ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

